# 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్

**-షాద్ నగర్ ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థిని దేవి ప్రియా ప్రతిభ**
**-అండర్ 14, 200 మీటర్ల పరుగు పందెంలో 2వ స్థానం**
**-100 మీటర్ల పరుగు పందెంలో 3వ స్థానం**
**-రాష్ట్రస్థాయి పోటీలకు దేవీప్రియ ఎంపిక**




**షాద్ నగర్ నవంబర్ 07, (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో ఢిల్లీ వరల్డ్ స్కూల్ షాద్ నగర్ విద్యార్థిని అత్యద్భుత ప్రతిభ కనబరిచింది. నవంబర్ 5, 2024 న సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించిన అండర్ 14 అథ్లెటిక్స్ లో ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థిని జె. వెంకటేశ్వర్లు కుమార్తె జె. దేవి ప్రియ 100 మీటర్ల పరుగు పందెంలో 3వ స్థానం, 200 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానంలో గెలుపొందింది. రంగారెడ్డి జిల్లా నుండి రాష్ట్రస్థాయి పోటీలకు దేవి ప్రియ ఎంపిక కావడం జరిగింది. ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థులను సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ప్రోత్సహించడం వల్ల ఇలా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికపోవడం జరిగిందని స్కూల్ యాజమాన్యం తెలిపింది. జె. దేవి ప్రియ అద్భుత ప్రతిభ కనబరిచి పథకాలు సాధించడం మరియు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల స్కూల్ యాజమాన్యం సంతోషం వ్యక్తం చేసింది. విద్యార్థిని విద్యార్థులు అందరూ చదువుతో పాటు క్రీడల్లో కూడా పాలుపంచుకుని ఘన విజయాలు సాధిస్తే అటు తల్లిదండ్రులకు, ఇటు స్కూల్ కి మంచి పేరు తెచ్చిన వారవుతారని, క్రీడల వల్ల విద్యార్థిని విద్యార్థులు మానసికంగా శారీరకంగా దృఢంగా తయారవుతారని, తద్వారా ఇంత పెద్ద సమస్య అయినా అవలీలగా తీర్చుకునే స్థాయికి చేరుతారని, గుండె ధైర్యం మెండుగా కలిగి ఉంటారని, కావున విద్యార్థినీ విద్యార్థులు అందరూ క్రీడలపై కూడా దృష్టి సారించాలని స్కూల్ యాజమాన్యం తెలిపింది.

## ఉచిత చేప పిల్లల పంపిణీకి హాజరైన అదనపు కలెక్టర్.

**-ఘన స్వాగతం పలికిన మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, మత్స్యకార సంఘం నాయకులు**



**నందిగామ 7, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామం అక్కమ్మ చెరువులో సబ్సిడీపై ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమానికి గురువారం రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.గ్రామ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ,మత్స్యకారుల సంఘం సభ్యులు పుష్పగుచ్ఛాన్ని అందిస్తూ స్వాగతం పలికారు.

## ఆంజనేయస్వామి దేవాలయంకు విరాళం ఇచ్చిన కౌన్సిలర్ కానుగు అనంతయ్య



**షాద్ నగర్ నవంబర్ 07, (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**
మొగిలిగిద్ద గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం కు షాద్ నగర్ పట్టణం13వ వార్డ్ కౌన్సిలర్ అనంతయ్య గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ అంజనేయ స్వామి దేవాలయం కు 25 వేల రూపాయల విరాళం ఇచ్చినారు వారికి వారి కుటుంబానికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య మత్యాకారుల జాతీయ వర్గ సభ్యులు పిల్లి యాదయ్య ,నరహరి శేఖర్, జిటీ మోహన్ ,అందె రఘు తదితరులు పాల్గొన్నారు..


## ఉండ్రాజవరంలో అగ్ని ప్రమాదాలతో వారం రోజుల్లో 12 మంది దుర్మరణం



**నిడదవోలు, నవంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలంలో వారం రోజుల వ్యవధిలో జరిగిన అగ్ని ప్రమాదాలు 12 మంది ప్రాణాలను బలిగొన్నాయి. అక్టోబర్ 30 బుధవారం పసలపూడి గ్రామంలోని సాయి ఫైర్ వర్క్స్ లో పిడుగు పడటంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించగా, ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారిలో వేగిరోతు శ్రీవల్లి, గుమ్మడి సునీత, విప్పర్తి వెంకటేశ్వరరావు, కడియం కుమారి, శీలం లక్ష్మి, మందలంక కమలరత్నం, చుక్క పెద్దింట్లు తదితరులు చికిత్స పొందుతూ మరణించారు.దీపావళి రోజున టపాసులు కాలుస్తూ గాయపడ్డ యాతం వెంకటరత్నం నవంబర్ 1న మరణించాడు.నవంబర్ 4న తాడిపర్రు గ్రామంలో ఫ్లెక్సీ కడుతూ విద్యుత్ షాక్ కు గురై బొల్లా వీర్రాజు, మారిశెట్టి మణికంఠ, పామర్తి నాగేంద్ర, కాసగాని కృష్ణ అనే నలుగురు యువకులు మరణించారు.వీటితో కలిపి, ఒక్క వారం రోజుల వ్యవధిలో 12 మంది ప్రాణాలు కోల్పోవడం, ఉండ్రాజవరం మండలంలో తీవ్రమైన ఆందోళనకు దారితీసింది.

## కరాటే శిక్షణలతోనే విద్యార్థులకు శారీరక,మానసిక వికాసం

**-న్యూ కుంఫ్ కరటే అహ్మద్ మాస్టర్ వెల్లడి.**



**ఫరూక్ నగర్ నవంబర్ 07 ,(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలంలోని వెల్జర్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల ఆత్మరక్షణ కోసం కుంగ్ ఫు, కరాటే క్లాసులు ప్రారంభమయ్యాయి. అహ్మద్ మాస్టర్ (బ్రూస్ లీ) ఆధ్వర్యంలో ఈ శిక్షణలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, కుంగ్ ఫు, కరాటే వంటి శిక్షణలు బాలికల శారీరక మరియు మానసిక వికాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఇలాంటి ఆటలు, క్రీడల పట్ల ప్రోత్సహించాలని అభిప్రాయపడ్డారు.

## బాలాజీ తాపీ మేస్త్రి నూతన కార్యవర్గాన్నికి సన్మానించిన

**-డిసిసి అధికార ప్రతీనీధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి**



తాపీ మేస్త్రి నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి

**కడ్తాల్ నవంబర్ 7,(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఈరోజు బాలాజీ తాపీ మేస్త్రి సంఘం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కాలే శ్రీరాములు, ఉపాధ్యక్షుడు సిద్దిగారి మహేష్, మరియు గుర్రాల జంగయ్య మల్లేష్ రాములు నర్సింహా కృష్ణ సంఘం సభ్యులకు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా సంఘం సభ్యులు,తాపీ మేస్త్రి సంఘం సభ్యులు కోరిక మేరకు కమిటీ హాలో మరియు ఇన్సూరెన్స్ చెయిస్తామనీ (ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ) గూడూరు శ్రీనివాస్ రెడ్డి గారు హామీ ఇచ్చారు తాపీ మేస్త్రి సంఘానికి ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని నూతన కార్యవర్గం కలిసికట్టుగా పనిచేస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిచ్చనాయక్ , చేగురి వెంకష్ , మాజీ కో ఆప్షన్ సభ్యులు జాంగిర్ బాబా, మండల గౌడ సంఘం అధ్యక్షులు మలే మల్లేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు మంకీ శ్రీను ,రమేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బడిని బాగు చేసేందుకు ముందుకొచ్చిన యువకులు



**మాడుగుల, నవంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మాడుగుల మండలం అప్పారెడ్డి పల్లి గ్రామంలో అప్పారెడ్డిపల్లి ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ డెవలప్మెంట్ సొసైటీ ఇచ్చిన మనబడి మనమే బాగు చేసుకుందాం మరియు పే బ్యాక్ టు ద సొసైటీ పిలుపుకు స్పందిస్తూ, గ్రామ యువకులు కూర సాయి, పాలకూర ప్రసాద్, నాగిల్ల రాఘవేందర్ ముందుకొచ్చి తమ సొంత ఖర్చులతో గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు బెల్ట్, టై, బ్యాడ్జీలు అందజేశారు.వీరికి పేరెంట్స్ కమిటీ తరపున పలాది సైదులు, కూర సాయి, పాలకుర్ల ప్రసాద్, ధోనాదుల జంగయ్య, ప్రధానోపాధ్యాయురాలు మంగా, ఉపాధ్యాయులు శ్రీనివాస్ మరియు గణేష్ తదితరులు సన్మానించారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



**కొల్లాపూర్, నవంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కొల్లాపూర్ మండలం ఎన్మనబెట్ల గ్రామ మరియు తెల్లపలుగు తాండాకు చెందిన కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు తహసీల్దార్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు ఎన్మనబెట్ల మాజీ సర్పంచ్ మేకల నాగరాజు, మాజీ ఎంపీపీ నిరంజన్ రావు, మాజీ సర్పంచ్ పాశం నాగరాజు, కోళ్ళ వెంకటేష్, చటమోని సత్యనారాయణ, బేవిని పురుషోత్తం, శ్రీరామ్, పాశం పరుశురాం, గనాలు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిసిని కలిసిన తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి



**హైదరాబాద్, నవంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిహెచ్ఎంసి సర్కిల్ 23 డిప్యూటీ కమిషనర్ వంశీ కృష్ణని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో, జర్నలిస్టులు తెల్ల హరికృష్ణ, ఎర్ర యాకయ్య, మాణిక్ రెడ్డి, మారుతి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపోచంపల్లిలో ది నైబర్హుడ్ కమ్యూనిటీ 10వ వార్షిక క్రీడా పోటీలు

**గుండ్లపోచంపల్లి, నవంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గుండ్లపోచంపల్లి లోని ది నైబర్హుడ్ గేటెడ్ కమ్యూనిటీలో వారి 10వ వార్షిక క్రీడా సంబరాల భాగంగా ఈనెల 9వ తేదీ న ప్రారంభ వేడుక నిర్వహించనున్నారు. ఈ ప్రారంభ వేడుకలో పాల్గొనడానికి ప్రసిద్ధ క్రీడా ప్రముఖులు మరియు వివిధ నాయకులు అంగీకరించారు.శారీరక దృఢత్వాన్ని ప్రోత్సహించడానికి మరియు క్రీడలపై ఆసక్తిని పెంపొందించడానికి, ది నైబర్హుడ్ కమ్యూనిటీలో ప్రతి సంవత్సరం రెండు నెలల పాటు క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో అన్ని వయస్సుల ఆడ మగ నివాసితులు పాల్గొని క్రికెట్, వాలీబాల్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, రన్నింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్ వంటి వివిధ ఆటలను ఆడతారు.ఈ మహత్తర కార్యానికి మద్దతుగా, మీడియా సిబ్బంది అందరూ వచ్చి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కవర్ చేయాల్సిందిగా ది నైబర్హుడ్, రైమ్ అండ్ రిథమ్ (ఆర్ అండ్ ఆర్ -2024) ఆర్గనైజింగ్ కమిటీ కోరింది.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ డీఈఓ



**మహబూబ్ నగర్ నవంబర్,7(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహబూబ్ నగర్ జిల్లా విద్యాధికారి (డీఈఓ) రవీందర్, గురువారం లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారుల చేతికి చిక్కాడు. వివరాల్లోకి వెళితే, 98 డీఎస్సీ ఉపాధ్యాయునికి సీనియారిటీ సవరణ కోసం డీఈఓను సంప్రదించగా, ఆయన రూ. 50,000 లంచం కోరినట్లు తెలుస్తోంది. ఆ ఉపాధ్యాయుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, ఏసీబీ డీఎస్పీ కృష్ణ గౌడ్ నేతృత్వంలో గురువారం డీఈఓ ఇంట్లో ప్రత్యేక దాడి నిర్వహించి, లంచం తీసుకుంటున్నసమయంలో డీఈఓ రవీందర్‌ను పట్టుకున్నారు.

